# పిఆర్‌సి 29 శాతం, ఐఆర్ విడుదల చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన యుటిఎఫ్ నాయకులు

కదిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సి 29, ఐఆర్ విడుదల చేయాలని గురువారం స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన మారిందన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొన్ని బకాయిలు చెల్లించడం తప్పా పూర్తి స్థాయిలో తమ సమస్యలను పరిష్కరించలేదన్నారు. దీపావళి కానుకగా ఒక్క డిఏతో సరిపెట్టారని, సంక్రాంతి కానుకగా రూ.1100 కోట్లు డిఎ బకాయిలు జమాకాలేదన్నారు. అన్నింటికి మించి ఉద్యోగులకు 12వ పిఆర్‌సి, 1-7-2023 నుంచి అమలు కావాల్సి ఉందని, గత ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమిషన్ నియమించిన ప్రభుత్వం మారినందుకు ఆయన తన పదవికి రాజీనామా చేశారన్నారు. వారు రాజీ నామా చేసి 18 నెలలు కావస్తున్నా, కొత్త కమిషన్‌ను నియమించలేదన్నారు. ఇప్పటికే 30 నెలలపా టు రావాల్సి న పిఆర్‌సి బకాయిలు కోల్పోతున్నామని, ఆవేదన వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పదవీ వివరమణ పొం దిన వారికి 18 నెలల కాలంలో గ్రాటిట్యూ డ్‌లు, ఎన్కాష్ మెంట్ చెల్లించలేదన్నా రు. వీటన్నింటి నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యా య పెన్షనర్ల సమస్యల పరిష్కా రానికై త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటా యించే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శిలు మల్లికార్జున, రవివర్ధన్‌రెడ్డి, సునీల్‌కుమార్, సుబ్బారెడ్డి, మధు సూధన్, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేయాలని నిరసన

పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2006లో అమలైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, మండల కమిటీ కార్మికులు పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్లు మార్చి అమలు చేస్తోందన్నారు. ఒక పక్క ధరలు పెరుగుదల మరొక పక్క ఉపాధి లేకపోవడం వల్ల గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థి తుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడానికి కేంద్రంలో గత ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేసిందన్నారు. ఉపాధి పని వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనులు కల్పించడంతో పేదలకు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో 90 శాతం కేంద్రం ఇస్తూ ఉంటే 10శాతం రాష్ట్రాలు భరించేవని, ఎంఎస్ఆర్‌జిఏ పథకాన్ని రద్దుచేసి మోడీ ప్రభుత్వం విబిజి రామ్ జి పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ఈ పథకంలో 60 శాతం రాష్ట్రాలు 40 శాతం కేంద్రం నిధులు కేటాయించాలని పేర్కొందన్నారు. మోడీ ప్రభుత్వం ఏదో ఒక విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయ దానికి ఆలో చిస్తోందన్నారు. అందుచ తనే ఈ పథకాన్ని రద్దుచేసి జి రాంజీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కావున జి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి పథకాన్ని పునరుద్ద రించాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జనరల్ సమ్మె చేయడాన్ని వ్యవసాయ కార్మిక రైతు మహిళా సంఘా లు ఇతర ప్రజా సంఘాలన్నీ పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు వ్యవ సాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, కెవివిఎస్ నాగభూ షణ్, రైతు నాయకుడు బి.శివారెడ్డి, జె.పెద్దయ్య, టి.ఆదినారాయణ, రఘువీరా, నంద, నాగేషు, తక్కళ్లపల్లి రామాంజి, చందు, వెంకటరమణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరాచకాలతో అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోము

## - జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెడుతుంటే ఓర్వలేక జగన్, ఆ పార్టీ నాయకులు అరాచకాలను సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృ ద్ధి చూసి ఓర్వలేక జగన్ అపద్దాలతో అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. తిరు మల లడ్డు కల్తీ నెయ్యి వాడారన్నది ముమ్మాటికి నిజమని, ఇప్పటికే సిట్ నివేదిక చెబుతున్నప్పటికీ తప్పును కప్పిపుచ్చుకోవాలని అరాచకాలు సృష్టిస్తు న్నారన్నారు.

ఎన్‌డిడిబి ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు ఆనవాలు ఉన్నా యని, ఆ విషయాన్ని బహిర్గతం అయ్యాక ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిందన్నారు. కల్తీ నెయ్యి కేసులో ప్రభుత్వం దోషులను చట్టం ముందు నిలబెడుతుందన్న భయంతో వాటిని డైవర్ట్ చేసేందుకు అంబటి రాంబాబును జగన్ పావుగా వాడు కుంటున్నారని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు క్షమాపణలు చెప్పాలని జగన్ గోల చేస్తున్నారని, ఎక్కడ సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించాల నినిలదీశారు. ఇప్పటికైనా అవాస్త వాలు మాట్లాడకుండా అభివృ ద్ధికి సహకరించాలని వారు హితవు పలికారు. సమావేశంలో జనసేన నాయకులు శివశంకర్, పట్టణ అధ్యక్షులు చలపతి, సాకె రవికుమార్, చిన్నపరెడ్డి, అంజిబాబులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

# ముదిగుబ్బ తహసీల్దారుగా మహేశ్వర్ రెడ్డి

ముదిగుబ్బ, ఫిబ్రవరీ 5 ప్రభాతవార్త

.ముదిగుబ్బ నూతన తాసిల్దారుగా గురువారం మహేశ్వర్ రెడ్డి బాధ్య తలు చేపట్టారు. గతంలో ఆమడగురు తాసిల్దార్ గా పనిచేసిన మహేశ్వర్ రెడ్డి తాజాగా ముదిగుబ్బ తాసిల్దారు గా రావడం ప్రజలు హర్షిస్తున్నారు ఎందుకంటే గతంలో ఇక్కడ తాసిల్దార్ లేకపోవడంతో డి టి బాధ్యతలు చేపడు తున్న నారాయణస్వామిని ఇన్చార్జి తాసిల్దారుగా నియమించారు. అయితే తాజాగా తాసిల్దార్ రావడంతో మండలంలోని పలు సమస్యలకు పరిష్కారం అవుతాయని పలువురు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అతిపెద్ద మండలం అయినా ముదిగుబ్బలోవిధులు నిర్వహించాలంటే కత్తి మీద సామేనంటూ పలువురు ప్రత్యక్షంగానే చర్చిం చుకుంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అన్వర్ హుస్సేన్ అనే తహసిల్ దార్ మండలంలోని పలు రికార్డులను అస్తవ్యస్తం చేసి తనకు అనుకూలంగా ఉన్నవారికి వేరే వారి పట్టా భూములను సైతం తన వారికి ఆన్లైన్ చేసి ఎంతో మంది రైతులను ఇబ్బంది పెట్టడం జరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే అప్పటి తాసిల్దార్ అన్వర్ హుస్సేన్ ఏసీబీ వాళ్లకు పట్టుబడి సస్పెండ్ కావడంతో అప్పటినుండి ఆయన చేసిన రికార్డులు నేటికీ కూడా పెండింగ్లో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదు ర్కొంటు న్నారుఅలాంటి ఎన్నో సమస్యలు ఈ మండలంలో పేరుకుపో యిన ట్లు తెలుస్తోంది ఇలాంటి తరుణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వర్ రెడ్డి ఎంతవరకు ప్రజలకు న్యాయం చేకూరుస్తాడు వేచి చూడాల్సిందే



# సత్యసాయి జిల్లా కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడుగా పసుపులేటి వెంకటేష్ నియామకం



నియామక పత్రాన్ని అందుకుంటున్న వెంకటేష్

ముదిగుబ్బ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపు లేటి వెంకటేష్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి పార్టీ ఆదేశాల మేరకు నిర్మించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్వయంగా వెంకటేష్కు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ పట్ల నిబద్ధత క్రమశిక్షణతో కూడిన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతను ఆయనకు అప్పగించిందని నాయకులు తెలిపారు. జిల్లా స్థాయిలో కిషన్ మోర్చా కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో పసుపులేటి వెంకటేష్ కీలకపాత్ర పోషిస్తా రని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.ఈసందర్భంగా పసుపులేటి వెంకటేష్మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడు పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామికి అలాగే జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. తాను ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి రైతుల సమస్యల పరిష్కారం యువతను రాజకీయాల్లో చైతన్యవంతులను చేయడమే తన లక్ష్యమని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నాయకుల ఆదేశాల మేరకు అహర్నిశలు శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు. పసుపులేటి వెంకటేష్ నియామకంతో సత్య జిల్లాలో కిషన్ మోర్చాకు మరింత ఊపు వస్తుందనిభవిష్యత్తులో కార్యక్రమాలతోపాటు అందరిని కలుపుకొని పార్టీకి కృషి చేస్తానన్నారు

# పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా..

## మల్లేపల్లి-దొరిగల్లు-మద్దన్నగారిపల్లి హైస్కూళ్లలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

ముదిగుబ్బ ఫిబ్రవరి 5 :( ప్రభాత వార్త )ఫోటో రైట్ అప్ .3. పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం ముదిగుబ్బమండలంలోనిమల్లేపల్లి, దొరిగల్లు, మద్దన్నగారిపల్లి పరిధిలోని హైస్కూళ్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధానంగా ఉద్దేశంగా పెట్టుకొని రాష్ట్రోపా ధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఘనంగానిర్వహించారు.రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందిం చిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను, ఎస్‌టీయూ ముదిగుబ్బ మండల అధ్యక్షుల విన్నపం మేరకు సిరిగారిపల్లి గ్రామానికి చెందినజనసేన విలేకర్ అలుగు మల్లికార్జున సహకారంతో జడ్.పి.హెచ్.ఎస్ మల్లేపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ దొరిగల్లు, జడ్.పి.హెచ్.ఎస్ మద్దన్నగారిపల్లి హైస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా జనసేన విలేకర్ అలుగు మల్లికార్జున మాట్లాడుతూ:గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చదువులో ప్రతి ఒక్కరి విజయానికి తోడ్పడడం ముఖ్యమైనది. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రయత్నం అభినందనీయం. అవసరం ఉన్నంత వరకు విద్యార్థులకు నా సహకారం కొనసాగుతుంది” అని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు,“రాష్ట్రోపా ధ్యాయ సంఘం రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థుల అర్థం చేసుకోవడానికి, పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో ప్రాక్టికల్ గైడ్‌గా మారుతుంది.

# 104 ఆరోగ్య రథం పై అవగాహన కార్యక్రమం

గాండ్లపెంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గార్లపెట్ట పరిధిలోని సోమయాజులపల్లి నందు 104 ఆరోగ్య రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ బా బా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు గర్భవతులకు బాలింతలకు వృద్ధులకు పడగలను లేవలేని వారి కి అందించు ఆరోగ్య రతం వైద్య సేవలను తెలియపరుచు ఉచిత వైద్య పరీక్షలు మందులు పంపిణీ ఆరోగ్య విద్య తెలియపరచి ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని పరిసరాల పరిశుభ్రతను ఉంచుకో వాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వ్యాధుల పట్ల జాగ్రత వహించా లని పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేదుకుంటుందని తెలియజేశారు అదే విధంగా స్పర్శ కార్యక్రమం గురించి తెలియజేస్తూ అలాంటి లక్షణాలు ఉన్నవారు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యము తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# తలుపుల నూతన తహసిల్దారుగా మురళీకృష్ణ

తలుపుల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:

తలుపుల నూతన తహసీల్దారుగా గురు వారం మురళీకృష్ణ నూతనంగా బాధ్య తలు చేపట్టారు. కదిరి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ తలుపులకు బదిలీపై వచ్చి నట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న టువంటి తహసి ల్దార్ రెడ్డి శేఖర్ కదిరికి బదిలీ అయినట్లు తెలి పారు. ఈ సందర్భంగా నూతన తహసి ల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవి న్యూ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తానని తెలి పారు ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తనను నేరుగా సంప్రదిం చవ చ్చని మండల ప్రజలకు సూచించారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.



# నూతన ఎస్ఐని కలిసిన మానవహక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్

తనకల్లు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తనకల్లు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌కుమార్‌ను గురువారం జిల్లా డివిఎంసి సభ్యులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం చెరుకూరు గంగులయ్య మాట్లా డుతూ ఎస్‌సి, ఎస్‌టిలు, బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యాలు, తదితర వాటిపై విచారించి పరిష్కరించాలని తెలియచేశారు. ఇందుకు ఎస్ఐ సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తోపు పారేసు, కదిరి డివిజన్ డివిఎంసి సభ్యులు రవీంద్ర, హెచ్‌ఆర్‌సిసిఐ జిల్లా జనరల్ సెక్రటరీ కోటకొండ కృష్ణప్ప, హెచ్‌ఆర్‌సిసిఐ కదిరి డివిజన్ సెక్రెటరీ డి.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్ఐని కలిసిన చెరుకూరి గంగులయ్య

# ప్రథమ చికిత్సలు మాత్రమే చేయవలెను



ఆర్.ఎం.పి వైద్యులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి ని అలేఖ్య,

నల్లచెరువు ఫిబ్రవరి: 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్య కేంద్రం నందు ఆర్ ఎంపి వైద్యులకు అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ అలేఖ్య నిర్వహించారు. ఈ సమావే శానికి తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ రెడ్డి, డాక్టర్ కల్పనా రెడ్డి, సిహెచ్ సుధాకర్, పాల్గొన్నారు సందర్భంగా వైద్యాధికారి అలేఖ్య మాట్లాడు తూ ఆర్.ఎం.పి వైద్యులు ల్యాబ్ టెక్నీషియన్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఫస్ట్ ఎయిడెడ్ సర్టిఫికెట్ కలిగి ఉండవలెనని దీంతోపాటు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించి ప్రథమ చికిత్స అని బోర్డులు పెట్టుకోవాలని ఆర్ఎంపీ లు చేయకూడని పనులు ఉన్నాయని అవి అలోపతి మెడిసిన్ క్లినిక్ నందు నిర్వహించ రాదన్నారు క్లినిక్ కు వచ్చిన రోగులకు ఇంజక్షన్ గాని ఐవీ సెట్ స్టాండ్ గాని ఉండకూడదని అర్హత లేదన్నారు ఆర్ఎంపీలు వారి పేర్ల ముందు డాక్టర్ అని రాయకూడదన్నారు ఈ సమావేశంలో ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

# నేడు కోమటికుంట్ల చెరువుకు నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే

పుట్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పుట్లూరు చెరువు నుండి కోమటికుంట్ల చెరువుకు శుక్రవా రం శింగనమల ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ నీటిని విడుదల చేయను న్నట్లు టిడిపి మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పుట్లూరు చెరువు నుండి కోమటికుంట్ల చెరువుకు ఎమ్మెల్యే నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల నీటి సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి తరలిన వైసిపి నేతలు

యాడికి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి మండల వైకాపా నాయకులు తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో యాడికి మండల వైకాపా కన్వీనర్ ఎం.సం జీవరాయుడు, తూట్రాళ్లపల్లి బోరెడ్డి రామకృష్ణారెడ్డి, రామరాజుపల్లి పెయ్యా లా మనోహరరెడ్డి, బుజ్జి, రాయలచెరువు ముచ్చుమారి బ్రహ్మానందరెడ్డి, వేలూరు జగదీశ్వరనాయుడు, తదితర వైసిపి నాయకులు వున్నారు.

# చిన్నారి మృతిపై విచారణ చేపట్టిన వైద్యాధికారులు

యల్లనూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో చిన్నారి అనుమానా స్పద మృతిపై వైద్యాధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏ.నాగఫణి భూషణ్ కుమార్, డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, వ్యాక్సిన్ మేనేజర్ రాజులు విచారణ చేపట్టారు. బుధవారం 85 నిట్టూరు గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఇందులో 85 నిట్టూరు గ్రామానికి చెందిన అనిల్, ఓబులేసుల (4 నెలల 15 రోజులు) కుమార్తె మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా వ్యాధి నిరోధకశాఖ అధికారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యాక్సి న్‌ను పరిశీలించారు. ఈ విషయంపై ఆశాకార్యకర్త సునిత, ఎంపిహెచ్‌ఏ రాణి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీరాజ్యం, మండల వైద్యాధికారి డాక్టర్ ఏ.లోకేష్‌కుమార్‌ను విచారణ చేపట్టారు.



తరలివెళుతున్న వైసిపి నాయకులు

# ఆలయం నిర్మాణానికి విరాళం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని శ్రీగుండం అభయా ంజ నేయస్వామి సన్నిధిలో నిర్మి స్తున్న శ్రీపట్టాభిరామ దేవస్థానం కొరకు తాడి పత్రి పట్టణానికి చెందిన రాయలసీమ ఉద్యమకారు డు తిప్పిరెడ్డి నాగార్జు నరెడ్డి 10 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. నాగార్జు నరెడ్డి తన జన్మదినం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఇటిక్యాల బాల్‌రెడ్డి చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు.



విరాళం అందచేస్తున్న దృశ్యం

# శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు

యల్లనూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూ రిబా గురుకుల పాఠశాల ఎదు రుగా నూతనం గా నిర్మించిన శ్రీషిరిడిసాయి బాబా ఆలయ ంలో గురువారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మాఘమా సం పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచా మృతాభిషే కాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీషిరిడిసాం ఋబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

# మీ భూమి మీ హక్కు పై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ రవి నాయక్ ,

నల్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త,

నల్లచెరువు మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామ సచివాలయం నందు పంచాయతీ లలో మి భూమి మి హక్కు పథకంపై తాసిల్దార్ రవి నాయక్ గ్రామాలలోని రైతులకు గురువారం గ్రామ సభ ఏర్పాటు చేసి మీ భూమి మీ హక్కు పథకం గురించి పూర్తిగా తాసిల్దార్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ, గ్రామాలలోని రైతుల తో పట్టాదారు పాసు పుస్తకాలు రాజముద్ర తోనే అందజేస్తేనే వాటికి వాటిని తీసుకోవాలన్నారు రైతులకు రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని గ్రామంలోని రైతుల తో సమావేశం ను ఏర్పాటు చేసి అందరి ఆమోదంతోనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వీఆర్వో సుశీల, మండల సర్వే షహతాజ్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు

# వంచన కేసు: ముగ్గురు అరెస్ట్, రూ.1.62 కోట్లు స్వాధీనం: ఎస్పీ డి.సుమన్ పనేకర్.

బళ్లారి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

ఈరోజు జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీ స్ కార్యాలయంలో మీడియా సమా వేశంలో జిల్లా ఎస్పీడి.సుమన్ పనేకర్ మాట్లాడుతూ బళ్లారి నగరంలోని కుంబార ఓణిలో ఉన్న వాసవి హోం నీడ్స్ ద్వారా అధిక లాభాలు ఇస్తామ ని ఆశ చూపి అక్రమ చిట్ వ్యాపారం నిర్వహించి వేలాది మందిని మోసం చేసిన కేసులో, దుకాణ యజమాని టి. విశ్వనాథ్ మరియు అతని కుటుంబ సభ్యులను పోలీసు లు అరెస్ట్ చేసి రూ.1,62,77,500 విలువైన నగదు మరియు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఆరోపితుడు టి. విశ్వనాథ్ (58) హోం నీడ్స్ సామగ్రి కొనుగోలు చేసిన వారికి 20 శాతం అదనపు వస్తువులు ఇస్తామని కూపన్లు ఇచ్చేవాడు. అనంతరం డిపాజిట్ చేస్తే 20 శాతం వడ్డీ ఇస్తామని హామీ ఇచ్చి కనీసం రూ.10 వేల నుంచి రూ.5 లక్షల వరకు వేలాది మందినుంచి డబ్బు వసూలు చేశాడు.ఈ లావాదేవీలు అనుమానాస్పదంగా మారడంతో గత ఏప్రిల్‌లో పోలీసులు విశ్వనాథ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత అందరికీ డబ్బు తిరిగి చెల్లిస్తానని చెప్పి ఆత్మహత్య లేఖ రాసి పరారయ్యాడు.ఈ విషయంలో బాధితులు బ్రూస్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీర్ఘకాలంగా పరారీలో ఉన్న నిందితుడిని, కొత్త ఎస్పీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పట్టుకున్నారు.గత ఏప్రిల్ 3న దుకాణంపై దాడి చేసి రూ.19,38,500 నగదును, ఏప్రిల్ 11న రూ.95 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే బ్యాంక్ ఖాతాల్లో ఉన్న రూ.5 లక్షల మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు.పరారీలో ఉన్న విశ్వనాథ్, అతని భార్య విశాలాక్షమ్మ (48) మరియు కుమారుడు విష్ణువర్ధన్ టి. (28)లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో జనవరి 26న అదుపులోకి తీసుకుని బళ్లారికి తరలించారు. అనంతరం ముగ్గురినీ న్యాయస్థాన కస్టడీకి అప్పగించారు.మళ్లీ కస్టడీలో విచారణ చేపట్టగా నిందితుల నుంచి అదనంగా రూ.37,39,000 నగదు మరియు 53.15 గ్రాముల బరువున్న నాలుగు బంగారు గాజులు (అంచనా విలువ రూ.6 లక్షలు) స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం రూ.1.62 కోట్ల విలువైన నగదు మరియు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుమన్ పన్నేకర్ తెలిపారు.



ఎస్పీ డి.సుమన్ పనేకర్

# ధర్మస్థళ గ్రామాభివృద్ధి యోజన నుంచి వాత్సల్య కిట్ పంపిణీ.

బళ్లారి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

శ్రీ క్షేత్ర ధర్మస్థళ గ్రామాభివృద్ధి యోజన ఆధ్వర్యంలో మాసాశనం పొందుతున్న లబ్ధిదారులకు ‘వాత్సల్య కిట్‌’లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ రోహితాక్ష గారు రత్నమ్మకు వాత్సల్య కిట్‌ను అందజేశారు.నగరంలోని గాంధీనగర్ వలయా నికి చెందిన దేవీనగర్ కార్యక్షేత్ర నివాసి రత్నమ్మ గత మూడు సంవత్స రాలుగా ఈ యోజన ద్వారా ప్రతి నెల రూ.1000 మాసాశనం పొందు తున్నారు. ప్రస్తుతం బళ్లారి జిల్లాలో 188 మంది లబ్ధిదారులకు ప్రతి నెల మొత్తం రూ.1,95,000 మాసాశనం పంపిణీ చేయబడుతోంది. దీనికి ధర్మస్థళ ధర్మాధికారులు మరియు డా. హేమావతి వి. హెగ్గడే గారు ఆమోదం తెలిపారు.అదేవిధంగా బళ్లారి-1 తాలూకా పరిధిలోని 34 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.34,000 మాసాశనం అందజేస్తున్నారు. మాసాశనం పొందుతున్న లబ్ధిదారులకు చాప, దిండు, దుప్పటి, చెంచా, చీర, దుస్తులు, సబ్బు, ప్లేట్, గ్లాస్, లొట్ట, నీళ్ల పాత్ర, బెడ్ షీట్, టవల్ మరియు పోషకాహారంతో కూడిన ‘వాత్సల్య కిట్‌’ను అందజేస్తుండగా, ఇల్లు లేని లబ్ధిదారులకు ‘వాత్సల్య గృహ’ నిర్మాణం కూడా యోజన ద్వారా కొనసాగుతోంది అని బళ్లారి-1 తాలూకా యోజనాధికారి బసవరాజ్ కె. తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వలయ పర్యవేక్షకులు మహమ్మద్ రఫీక్, జ్ఞానవికాస సమన్వయకర్త ఆశా, సంఘాల పదాధికారులు, స్వయం సహాయ సంఘ సభ్యులు మరియు సేవా ప్రతినిధి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# పంచ గ్యారంటీ పథకాలతో ప్రజల సంక్షేమం:

బళ్లారి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ గ్యారంటీ పథకాల వల్ల ప్రజల సమగ్ర సంక్షేమం సాధ్యమవుతోందని షిడగినమోళ్ గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి (పిడిఓ) నస్రద్ బాను అన్నారు.బళ్లారి తాలూకా మీనల్లి గ్రామంలో వార్తా మరియు ప్రజాసంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్ర ప్రచార కార్యక్రమంలో, ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాలు సహా వివిధ సంక్షేమ పథకాలపై జానపద సంగీతం ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు.పంచ గ్యారంటీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అక్షయ కళా ట్రస్ట్‌కు చెందిన కొత్త యరగూడి బృందం రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై జానపద సంగీత ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా షిడగినమోళ్ గ్రామపంచాయతీ అధ్యక్షురాలు సుజాత తాయన్న, ఉపాధ్యక్షుడు మహానంది తిమ్మయ్య, అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి, అక్షయ కళా ట్రస్ట్ అధ్యక్షుడు మరియు కళాకారుడు హెచ్.జి. సుంకప్ప, కళాకారులు సర్వమంగళమ్మ, పార్వతి, దేవేంద్రప్ప, తమట వాదకులు సోమశేఖర్, నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బసవరాజ్ ఈళిగనూర్‌కు పీహెచ్‌డీ

బళ్లారి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

బళ్లారిలోని విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర అధ్యయన విభాగం నుంచి బసవరాజ్ ఈళిగనూర్‌కు పీహెచ్‌డీ డిగ్రీ లభించింది. విశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర అధ్యయన విభాగం ప్రొఫెసర్ డా. రవి బి. మార్గదర్శకత్వంలో “కర్ణాటకలో స్టార్టప్ ఉపక్రమాలకు సంస్థాగత మద్దతుపై అధ్యయనం” అనే అంశంపై పరిశోధన ప్రబంధాన్ని సమర్పించినందుకు ఈ డిగ్రీని ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం బసవరాజ్ ఈళిగనూర్ విజయనగర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర అధ్యయన విభాగంలో సహాయ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## మహనీయుల జయంతి అర్థవంతంగా నిర్వహణ : రాజేష్ హెచ్.డి

బళ్లారి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో వివిధ మహనీయుల జయంతి కార్యక్రమాలను శిష్టాచారా నుసారం సక్రమంగా, అర్థవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు నగరంలోని పాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రాథమిక సన్నాహక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అసిస్టెంట్ కమిషనర్ రాజేష్ హెచ్.డి., ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్, ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ, ఫిబ్రవరి 20న సంత కవి సర్వజ్ఞ జయంతి కార్యక్రమాలను డా. జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

06ATP05_06ATP05.qxd 05-02-2026 PM 10:59 Page 1



## వికసిత్ భారత్ దిశగా గ్రామ సభ



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు



కార్యక్రమానికి హాజరైన ప్రజలు

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామంలో వీబీ జీ రామ్ జీ గ్రామసభ వేపులపర్తి లో బిజెపి మండల అధ్యక్షుడు గుడిసె పాతన్న తెదేపా మండల కన్వీనర్ పాలవండ్ల శ్రీరాములు అధ్యక్షతన వికసిత్ భారత్ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల పర్యటనలో బాగంగా కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి సీతారాం కుమారస్వామి బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ రైతులను ఉద్దేశించి ఉపాధి పథకానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు, ఈ కార్య క్రమం మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్ట్ నాయకులు ఉపాధి పని ని కేంద్రప్రభుత్వం తీసేస్తుంది అని దుష్ప్రచారం చేస్తున్నారు, పథకం లో మార్పులతో ఉపాధి కూలీలకు చాలా లబ్ధి చేకూరుతుంది అని అన్నారు . వీబీజీ రామ్ జి పథకం లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చేశారు అన్నారు, కూలీలకు 100 రోజుల నుండి ఇప్పుడు 125 రోజులకు పెంచిన ఘనత నరేంద్రమోది గారిది అన్నారు, రాబోవు రోజుల్లో ఈ పథకాన్ని రైతులకు అనుసంధానం చేస్తారన్నారు. అనంతరం పోలేపల్లి అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పిల్లల పందిస్తున్న పోషికహారాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు బాల్య వివాహాలు అరికట్టడమే ప్రధాన అంగన్వాడి టీచర్లకు తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం భైరవాణి తిప్ప ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి గారు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సతీష్ చంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర దేవి, సీనియర్ నాయకులు బంగారు మల్లారెడ్డి,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రామాంజనేయులు ,రాష్ట్ర దళిత మోర్చా ఉపాధ్యక్షులు శాంతకుమార్, మండల జిల్లా ఉపాధ్యక్షులు ముప్పురి దేవరాజ్, మండల అధ్యక్షులు గుడిసి పాతన్న ,పాలబండ్ల ఆంజినేయులు, చక్కా శుభ్రమణ్యం, అసెంబ్లీ కో కన్వీనర్ గంగాధర్,జిల్లా సి.హెచ్ కిసాన్ మోర్చా రామాంజనేయులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎరడికేర గ్రామాన్ని సందర్శించిన ఆర్డిఓ



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో

బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఎరడి కేర గ్రామాన్ని రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు సందర్శించారు ఇందులో భాగంగా డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాలను వెరిఫికేషన్ చేస్తూ కరెక్ట్ గా ఉన్న పాస్బుక్కులను ఈ కేవైసీ చేస్తారని జాయింట్ గా ఉన్న పాస్బుక్కులను సర్వే అనంతరం రైతులకు ఈ కేవైసీ చేసి. వారికి పట్టాదారు పాసుబుక్కులనుఅందచేస్తారని డివిజనల్ అధికారి వసంత బాబు రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు బ్రహ్మసముద్రం తాసిల్దార్ అర్ సుమతి . ఆర్ఐ నాగిరెడ్డి వీఆర్వో ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు

## జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి - సిపిఎం



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

జి రాంజీ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యదాతథంగా కొనసాగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు బైటాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 2006లో వామపక్షాల ఒత్తిడితో ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చి గ్రామీణ కూలీలకు పని హక్కు గ్యారెంటీ కల్పించిందన్నారు. అయితే మోడీ ప్రభుత్వం పేరు మార్పు సాకుతో చట్టాన్ని బలహీనపరిచే కుట్రలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం వల్ల భవిష్యత్తులో పనులు కల్పించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కొత్త పథకంలో ఫేస్ యాప్, రెండు పూటలా హాజరు, మేట్లకు ప్రోత్సాహకాలు తొలగించడం, టెంట్లు, మెడికల్ కిట్లు వంటి సదుపాయాలు రద్దు చేయడం ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. కొత్త పథకాన్ని పూర్తిగా రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, సంవత్సరానికి 200 పనిదినాలు, రోజువారీ కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, సుధాకర్, నరసింహా, లక్ష్మీనారాయణ, ఆదినారాయణప్ప, శంకర్‌రెడ్డి, గంగరాజు, ఆదినారాయణరెడ్డి, నాగరాజు, గోపాలప్ప, నారాయణప్ప, ముద్దమ్మ, ఆదిలక్ష్మి, రామాంజనమ్మ. రమణమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

గోరంట్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పట్టణంలోని రిటైర్డ్ ఉపాధ్యాయుల భవనంలో గురువారం పెన్షన్ భవన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి అధ్యక్షతన ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు, రవిచంద్ర, శ్యామల, మునిరాజు, గోరంట్లకు చెందిన డాక్టర్ బాషా ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌కు సంబంధించి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానంగా ఇండియన్ మెడికల్ సర్టిఫై పొందిన ప్రోడక్ట్ గురించి వాటి వల్ల లబించే ఆరోగ్యం వంటి విషయాలపై వివరించారు.



అనంతరం నిర్వాహకులు రఘురామిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవన్ అధ్యక్షున్ని సన్మానిస్తున్న నిర్వాహకులు

## ప్రజలకు చైతన్యం కల్పించడానికే పల్లె నిద్ర

అసాంఘిక కార్యకలాపాల పై రాజీఖి పడని ఎస్సై చిన్న రాయుడు



పల్లె నిద్ర చేస్తున్న ఎస్సై చిన్న రాయుడు, మరియు సిబ్బంది

గుమ్మఘట్ట ఫిబ్రవరి 05 ప్రభాత వార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు పలు సమస్యాత్మక గ్రామాలలో బుధవారం రాత్రి మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మరియు అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా ప్రజల్ని చైతన్యం చేశారు. ఆయా గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూనే ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే తదితర విషయాల గురించి అవగాహన చేశారు, ప్రజలకు పోలీసులు చేసిన సూచనలు, అవగాహనలు కల్పించారు మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, గంజాయి అక్రమ రవాణా విక్రయాలు, వినియోగం, అక్రమ మద్యం, నాటు సారాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి. వీటి కట్టడి కోసం చట్టం గట్టిగా పని చేస్తుందని ప్రజలకు సూచించార అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100/112 నంబర్లకు కాల్ చేసి అందించాలని... సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు మరియు సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎయిడ్స్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కనేకల్ ఫిబ్రవరి 05 ప్రభాతవార్త

కణేకల్ మండలం జక్కలవడికి గ్రామంలో ఎర్రగుంట పి.హెచ్.సి. సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరం లో ఎర్రగుంట పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డా. మల్లీశ్వరి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించడం జరిగింది. డీ.ఆర్.పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ అలాగే హెచ్. ఐ. వి. ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.అలాగే నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ బి.పి. మరియు షుగర్ వంటి వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ అవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జోనల్ సూపర్వైజర్ శ్రీరా ములు మాట్లాడుతూ టి.బి. గురించి అవగాహన కల్పిస్తూ అలాగే టి.బి. యొక్క లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారిని వివక్షత కి గురిచేయకూడదని తెలియజేశారు. ఏఎన్ఎమ్ ఇందిరా గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే వారి పౌష్టికాహారం తీసుకోవాలి అన్నారు. హెచ్.ఐ.వి పరీక్షలతో పాటు బీపి,షుగర్, హెచ్.బీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. మల్లీశ్వరి, ఎంపీహెచ్ఈఓతిరుపాల్ నాయక్,ఎంపీహెచ్ఏ మురళీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ పద్మలత,ఏఎన్ఎం ఇందిరా, ఎం.ఎల్.హెచ్.పి రాజేశ్వరి,జోనల్ సూపర్వైజర్ శ్రీరాములు లింక్ వర్కర్స్ నాగేంద్ర ,నాగరాజు,104 సిబ్బంది వన్నూరు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా మధునాయక్



గోరంట్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గోరంట్ల మండల నూతన ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా మధునాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక రెవిన్యూ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. మధునాయక్ ఇది వరకు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తూ డిప్యూటీ తహశీల్దార్‌గా గోరంట్లకు బదిలీ కావడం గోరంట్లలో రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడంతో మధునాయక్‌కు తాత్కాలికంగా ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించడంతో ఆయన గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు.

## ఇన్‌చార్జ్ తహశీల్దార్ మధునాయక్‌కు సన్మానం



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గోరంట్ల మండల నూతన ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మధునాయక్‌ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురు వారం మండల టిడిపి నాయకులు, నారా లోకేష్ యువదళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, మాజీ డీలర్ వృషభ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హోటల్ చాంద్‌బాష, రాజారెడ్డి, తదితరులు ఇన్‌చార్జ్ తహశీల్దార్ మధు నాయక్‌ను ఆయన చాంబర్‌లో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రీ సర్వే లో పాల్గొన్న తహసీల్దార్

పరిగి ఫిబ్రవరి 5(ప్రభాత వార్త)

పరిగి మండలం శిరేకోళం రెవిన్యూ గ్రామం జంగాలపల్లి గ్రామ పొలాలలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ కు హాజరు అయి గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. గ్రౌండ్ ట్రూథింగ్ దశ లో రైతులు కచ్చితంగా హాజరు కావాలని, వారి వారి గట్లు చూపాలని, వారి ఫోటో, ఆధార్, ఫోన్ నెంబర్, అడ్రెస్, కులం వివరాలు గ్రామ రెవిన్యూ అధికారికి అందించాలని తద్వారా కొత్త పట్టాదారు పాసుబుక్ తప్పులు లేకుండా వస్తుందని తెలియచేయడం జరిగింది. పట్టాదారు చని పోయిన కేసులలో కుటుంబ సభ్యులు 100 రూపాయల తో రిజిస్ట్రేషన్ చేసుకొని వచ్చిన యెడల ఆటో మ్యుటేషన్ జరిగి కొత్త పాసుబుక్ కుటుంబ సభ్యుల పేరు తో వస్తుంది అని తెలియ జేశారు

## మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే లక్ష్యం

-గార్మెంట్స్ డిజైనింగ్‌పై శిక్షణా కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శైలజ



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ



హాజరైన మహిళలు

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ అన్నారు. పట్టణంలోని వెలుగు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం గారె మ్మెంట్స్ డిజైనింగ్‌పై మహిళలకు 10 రోజులపాటు జరగనున్న శిక్షణా కార్యక్రమాన్ని పీడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ శైలజ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో మహిళలకు కొత్త కొత్త మోడల్స్, డిజైన్లతో వస్త్రాలను కుట్టడంపై అనుభవజ్ఞులు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ తర్వాత వివిధ రకాల గార్మెంట్స్ యూనిట్లతో టై అప్ చేసుకొని మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రవి మాట్లాడుతూ సినీ కాస్ట్యూమ్స్ డిజైనర్స్ ద్వారా మెలుకువలు నేర్పించడం జరుగుతుందని శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి, వెలుగు ఏపీఎం శివయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, మాదినేని రామాంజినేయులు, మోపిడి గోవిందు, పి.రాజేష్, ఎం.వరప్రసాద్, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన శిక్షణపట్ల ఆసక్తిగల మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం యదావిధిగా కొనసాగించాలి



సిపిఎం నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక రెవిన్యూ కార్యాలయం ఎదుట గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పేదల పని హక్కును కాలరాసే విధంగా ఉన్న చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐ హనుమాన్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి నిర్మల, నాయకులు మల్లికార్జున, నవీన్, చందు, సావిత్రి, రవి, నాగరత్న, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు పొందిన ఎస్టీవి రఫీ, కెఎస్‌కె సునీల్, సీనియర్ పాత్రికేయుడు తన్నీరు శ్రీనివాసులును తోటి విలేకరులు గురువారం ఘనంగా సత్కరించారు. అనంత షార్ట్ ఫిలిమ్స్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారికి ఈ అవార్డును అందజేయడం జరిగింది. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో వారిని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేశారు. అదేవిధంగా జనసేన కన్వీనర్ పాటిల్ సురేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలు



ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

10వ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా వ్రాయాలని ఎస్ఐ సురేష్‌బాబు సూచించారు. ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్ష ప్రశ్నాపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. అందుకే ముందస్తుగా అవగాహన నిమిత్తం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, శ్యాంసుందర్, రంజిత్, శంకరప్ప, మోహన్, లోకేష్, పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ వితరణ

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

పట్టణం బాలికోన్నత పాఠశాల యందు విద్యను అభ్యసిస్తున్న పదవతరగతి విద్యార్థులకు జ్యోతిర్మయి జూనియర్ కళాశాల, జ్యోతిర్మయి డిగ్రీ కళాశాల ల కరాస్పాండెంట్ రాము సొంత నిధులతో 110 మంది పిల్లలకు గురువారం పరీక్ష అట్టల ను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాము మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా నేను సహితం భాగస్వామ్యం అవుతానని తెలియజేసారు. విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా విద్యార్థులు సంస్థలను స్థాపించి విద్యా సేవలందిస్తున్న రాము కు ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వనజ ,ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, మూర్తి, వెంకటేశులు, తెలుగు దేశం నాయకులు రామన్న, కమిటీ మెంబెర్ రాము, మారుతీ లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

## “ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం”

-పోస్టర్లను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏపీ యుటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, ర్యాంకులు మాత్రమే కాదని ఈ బడి చుట్టూ సమాజం ఉందని, భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలను తీర్చగలిగిన వనరులుగా మారాలి అనేది విద్యా యొక్క లక్ష్యమని ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటీఎఫ్) నాయకులు అన్నారు. ఏపీ యుటీఎఫ్ ఆధ్వర్యంలో “ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం..ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం” అనే ప్రచార కరపత్రాలను యుటీఎఫ్ సీనియర్ నాయకులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి ఫెడరేషన్ ఇతర నాయకులతో కలిసి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. 2026-27 నూతన అకాడమిక్ సంవత్సరం జూన్‌లో ప్రారంభం కాబోతుందని బడిఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతను కూడా తీసుకుందామన్నారు. పిల్లలు ఉంటే ప్రభుత్వ బడి ఉంటుంది, ప్రభుత్వ బడి ఉంటే ఉపాధ్యాయులు ఉంటారు, ఉపాధ్యాయులు ఉంటేనే హక్కులుంటాయి, హక్కులు సాధించడానికి సంఘాలు ఉంటాయని అందరం గుర్తుంచుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శేఖర్, ఆడిట్ మెంబర్ బండయ్య, ఉరవకొండ, విడపనకల్లు మండలాల అధ్యక్షులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, వజ్రకరూరు మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, నాయకులు రాజశేఖర్, జగదీష్, నాగరాజు, వేణు, మధుబాబు, ఇస్లాంబాషా, శివ, సంతోష్, శ్రీనివాసులు, విశ్వనాథ్, ఎర్రిస్వామి, శ్రీధర్, పోతప్ప, సుధాకర్, షాలేం, గిరి, సంతోష్, వెంకట్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## పాలిసెట్-2026 ప్రవేశ పరీక్ష నిర్వహణ కోసం ఉరవకొండ ఎంపిక

-పాలిసెట్ కో ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ



కె.అశ్రిఫ్ అలీ

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్-2026 నిర్వహణ కొరకు ఉరవకొండ పట్టణంను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఎంపిక చేసిందని పాలిసెట్ కో ఆర్డినేటర్, చిన్నముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణం పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షకు ఎంపిక కావడం 10వ తరగతి విద్యార్థులకు శుభవార్తని అన్నారు. ఇప్పటివరకు విద్యార్థులు పాలిసెట్ పరీక్ష రాయడానికి దూరంలో ఉన్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేవారన్నారు. ఇప్పుడు ప్రవేశ పరీక్షా కేంద్రాలు ఉరవకొండ పట్టణంలోని కళాశాలలు, పాఠశాలల్లో ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ఉరవకొండ పట్టణాన్ని పాలిసెట్-2026 పరీక్ష కేంద్రంగా ఎంపిక చేయడంపై రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ గుమ్మల గణేష్‌కుమార్‌కు కో ఆర్డినేటర్ కె.అశ్రిఫ్ అలీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

-ఏపీ ఎన్‌జీజీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఏపీఎన్‌జీజీవో నాయకులు

-హాజరైన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి



ఏపీఎన్‌జీజీవో డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఏపీ ఎన్‌జీజీవో ఉరవకొండ తాలుకా అధ్యక్షులు యం.భాస్కర్‌బాబు, ప్రధాన కార్యదర్శి పి.గురుప్రసాద్ అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏపీ ఎన్‌జీజీవో (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం) డైరీ, 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి చేతుల మీదుగా నిర్వహించారు. డైరీ, క్యాలెండర్ ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 26న జిల్లా కేంద్రం అనంతపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎంపీహెచ్ఈవోగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వజ్రకరూరు పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈవో, ఏపీ ఎన్‌జీజీవో తాలుకా ప్రధాన కార్యదర్శి పి.గురుప్రసాద్‌ను శాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జి.అశ్వర్థనారాయణ, దేవరకొండ ప్రసాద్, పర్వతప్ప, కోశాధికారి ధన శేఖర్, కార్యదర్శులు ప్రసాదరావు, అబ్దుల్ మునాఫ్, విజయ్‌కుమార్, అరుణమ్మ, కార్యవర్గ సభ్యులు జి.జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

కొత్తచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మృతుడు రఘునాథ్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు మండలం, కోడప గానీపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కేసాపురం సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ జి రఘునాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంతం ప్రభాకర్ చౌదరి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి పుట్టపర్తి ఎంపీపీ ఏవి రమణారెడ్డి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి , పుట్టపర్తి నియోజకవర్గం లోనిపలువురు వైసిపి నేతలు వారి స్వగృహానికి వెళ్లి రఘునాథ రెడ్డి పార్థవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైఎస్ఆర్సిపి పార్టీలో ఒక సీనియర్ నేత ను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అన్నారు అనంతరం ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి మనోధైరం కల్పించారు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన శ్రేయోభిలాషులు తరలివచ్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకి మృతుడు రఘునాథ్ రెడ్డి అంత్యక్రియలు స్వగ్రామం కొడప గాని పల్లి లో నిర్వహించారు అంత్యక్రియలు మహిళలు పార్టీ శ్రేయోభిలాషులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి.



కరపత్రాల విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

**సోమందేపల్లి ఫిబ్రవరి 05 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంపై పై వికసిత్ దాడి సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘము ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు గ్రామాల్లో ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమందపల్లి మండలం పరిధిలోని రూకలపల్లి ముదిపుకుంట జూలుకుంట వివిధ గ్రామాల్లో ఉపాధి కూలీలతో కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ఈనెల తొమ్మిదో తారీఖు పెనుగొండ సబ్ కలెక్టర్ ఆఫీస్ తో వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బాలస్వామి మండల సిపిఐ కార్యదర్శి రాజగోపాల్ 2004లో యూపీఏ గవర్నమెంట్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ప్రారంభించడం జరిగింది అప్పటి కేంద్ర కమిటీ ఎంపీలు 70 మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు మాకు ఎటువంటి పదవులు వద్దు గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు ఉపాధి కొరకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నో పోరాటాలు చేయగా జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ గవర్నమెంట్ ప్రారంభించింది బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో అనేకలు నిబంధనలతో నిర్వీర్యం చేయాలని పూనుకున్నది ఇప్పుడు కొత్త పథకం వి బి జి రామ్ జి పేరు తెచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని చేస్తున్నది వి బి జి రామ్ పథకాన్ని తొలగించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రెండు పుట్ల పని విధానాన్ని తీసేయాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు ఎనిమిది వందల రూపాయల కూలి ఇవ్వాలని అడిగిన వెంటనే పని కల్పించాలని పని ప్రదేశంలో తాగడానికి నీరు మెడికల్ కిట్లు మజ్జిగ గడ్డపార పద్మకు పని ప్రదేశం 5 కిలోమీటర్లు దూరం ఉంటే చార్జీలు వేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశు జై శ్రీనివాసులు నంజుండప్ప శ్రీరాములు హనుమంతప్ప శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రొళ్ళ మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఖబర్దార్



మాట్లాడుతున్న మండల సింగల్ విండో అధ్యక్షులు

**అమరాపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రొళ్ళ మండల వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ నియోజకవర్గ అభివృద్ధిపై ఒక్కసారి ఆలోచించాలని, అనవసరంగా మాట్లాడితే ఖబర్దార్ అని విరుచుకుపడ్డారు. రొళ్ళ మండల ప్రజా పరిషత్ ఎంపీపీ ఎన్నికలు అవిశ్వాస తీర్మానం చేసిన తర్వాత మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి గురించి తప్పుడు వాక్యాలుమాట్లాడడం సబబు కాదని ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి తమ్మడే పల్లి హనుమంతరాయ, వలస పంచాయతి టిడిపి కన్వీనర్ బిఎస్ నాగరాజు తదితరుల సమక్షంలో సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాల గురించి వివరిస్తూ ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం ,సిసి రోడ్లు, బి టి రోడ్డులు, ఇక పించన్లు,మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, సూపర్ సిక్స్ గురించి వివరిస్తూ, సైకో వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడిన మాటలను తిప్పికొట్టారు. ప్రస్తుతం జరుగుతున్న మడకశిర నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమల గురించి వివరించి అలాగే కృష్ణార్జునులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గురించి ఎవరైనా సరే తప్పుగా మాట్లాడితేవిడిచి పెట్టేది లేదని అలాగే మా కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని ఆయన పేర్కొన్నారు

# వైకాపా పార్టీ మండల పరిశీలకుల నియామకం

**అమరాపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాష్ట్ర వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ , జిల్లా పరిశీలకులు రెడ్డప్పగారి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప సమక్షంలో నియోజకవర్గ పరిశీలకులను ప్రకటించారు. మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం మండల పరిశీలకులుగా వైసీ గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, రొళ్ళ మండలపరిశీలకులుగా ఎం. నాగేష్, సత్యనారాయణ, గుడిబండ మండలంపరిశీలకులుగా హలుకూరు కాంతరాజు, వైటి ప్రభాకర్ రెడ్డి, మడకశిర మండల వైకాపా పరిశీలకులుగా జిబి శివకుమార్ ,రంగేగౌడ్, అగలి పరిశీలకులుగాబి. అనంతరాజు, ఆనంద రంగారెడ్డి మడకశిర అర్బన్ పరిశీలకులుగా వై ఎన్ రవిశేఖర్ రెడ్డి, హెచ్.బి. నరసేగౌడ్ లను నియమిస్తూ అధికారికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రకటించడం పట్ల స్థానిక నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండలాల వారీగా మడకశిర నియోజకవర్గంలోని వైకాపా ముఖ్య నేతలను ప్రతి మండలానికి ఇద్దరు వంతున పార్టీ పరిశీలకులను సమన్వయకర్త ఈరలక్కప్ప ప్రకటించారు. స్థానిక నాయకుల్లో మరియు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గ్రామస్థాయి నుండి ప్రజలకు తెలియజేసే కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకుల బృందం పనిచేసే విధంగా కృషి చేయాలని లక్ష్యంతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కృషి చేసినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు

# సచివాలయంను తనిఖీ చేసిన తహసీల్దార్

**పరిగి ఫిబ్రవరి 5(ప్రభాత వార్త )**

సత్యసాయి జిల్లా పరిగి మండల తహసీల్దార్ హసీనా సుల్తానా, కోడిగేనాహల్లి సచివాలయం 2ను ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీ వివరాలు ఇలా .సచివాలయం సిబ్బంది స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ అప్,లో అటెండన్స్,యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రగతి,కోడిగేనహల్లి లేఔట్ నందలి ఇండ్ల నిర్మాణం స్టేజ్ కన్వర్షన్ ,సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేసి, సిబ్బంది కి తగు సూచనలు చేయడమైనది జిల్లా కలెక్టర్ శ్రీ సత్య సాయి జిల్లా వారి ఆదేశాల మేరకు వాట్స్ అప్ గవర్నన్స్ లో భాగంగా రెవిన్యూ మరియు ఇతర సేవలను వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలని డిజిటల్ అసిస్టెంట్ కు తెలియచేయడం జరిగింది సచివాలయమునకు సేవల నిమిత్తం వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి సిబ్బంది పని తీరు పై విచారించడం జరిగిందని తెలియ పరిచారు.



రికార్డ్ లను పరిశీలిస్తున్న దృశ్యం

# రైల్వే అభివృద్ధి పనులను సమీక్షించిన డి. ఆర్. యం. గుప్తా



రాయచూర్ రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన డిఆర్ఎం గుప్తా

**గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజనల్ రాయచూర్ రైల్వే స్టేషన్ను తనిఖీ చేసిన గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా రైల్వేలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. తనిఖీ సమయంలో తాత్కాలికంగా మార్చిన బుకింగ్ మరియు రిజర్వేషన్ కార్యాలయాన్ని, అలాగే స్టేషన్కు ప్రతిపాదించిన తాత్కాలిక ప్రధాన ప్రవేశ ద్వారాన్ని పరిశీలించి, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు చేశారు. వీరి వెంట వివిధ శాఖల రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో నూతిమడుగు విద్యార్థి ప్రతిభ



నాగపూర్‌లో జరిగిన క్రీడా పోటీల్లో మనోజ్ పాల్గొన్న దృశ్యం

**కంబదూరు ,ఫిబ్రవరి 5, ప్రభాత వార్త**

కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మనోజ్ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. కురుబ మనోజ్ నూతిమడుగు జడ్పీ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల మహారాష్ట్రలోని నాగపూర్ లో నిర్వహించిన జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున మనోజ్ పాల్గొని ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. సాఫ్ట్ బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రతిభ కనబరిచి క్వార్టర్స్ కు చేరినట్లు తెలుస్తుంది .గ్రామస్థాయి లో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల నుంచి జిల్లా , రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికై ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున జాతీయ క్రీడా పోటీల్లో మనోజ్ పాల్గొనడంతో విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు .గ్రామీణ స్థాయిలో ఆటలు మొదలుపెట్టిన మనోజ్, కఠిన సాధనతో రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ వేదికపై అడుగు పెట్టడం విశేషంగా మారింది. నూతిమడుగు గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు అతడిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు,నాయకులు

**ధర్మవరం,ఫిబ్రవరి05,ప్రభాతవార్త**

ధర్మవరం రూరల్ మండలం రావులచెరువు గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పాల్గొననున్నారని,ఈ సందర్భంగా ధర్మవరం మండల తహశీల్దార్ సురేష్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి సభ నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించారు. పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకు భరోసా కల్పించే కీలకమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. అధికారులు, నాయకులు సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్ర, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, నేలకోట రాము, నేలకోట తండా చిరు, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్పిఓ సిసిలు క్షేత్ర స్థాయి సందర్శన

**గుడిబండ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

జిల్లాలోని ఎఫ్పిఓ సిసిలు మండల పరిధిలోని కరికెర,గుడిబండ గ్రామాలకు చెందిన రైతు ఉత్పత్తిదారులు సంఘాల పనితీరును క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి,ఎఫ్పిఓ కార్యకలాపాలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.రైతుల ఆదాయం పెంపు, సమిష్టి సాగు విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే విధానాలపై ఎఫ్పిఓ ఎపిఎం రమణప్ప రైతుల నుండి వివరాలను తెలుసుకున్నారు.అలాగే ఎఫ్పిఓ ద్వారా ఉత్పత్తుల సమీకరణ, సరఫరా,నేరుగా మార్కెట్‌లకు చేరుకునే అవకాశాలపై ఆరా తీశారు.అలాగే కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్య 3 ఉదయ ఆక్వా సంఘాలకు 15 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ ఉత్తప్ప,ఉదయ్ ఆక్వా వెంకటసాయి,శాప్ వృత్తి నరసింహ,ఎఫ్పిఓ సిసి దేవరాజు, రామాంజనేయులు,యాంకర్ పవిత్ర,తదితరులు పాల్గొన్నారు.



రైతుల ఉత్పత్తులను పరిశీలిస్తున్న దృశ్యం

# ఎన్టీఆర్ ఘాటుకు నివాళులర్పించిన మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్

**రొళ్ల ఫిబ్రవరి5 ప్రభాతవార్త**

హైదరాబాద్ లో స్వర్గీయ ఎన్టీఆర్ ఘాట్ నీ గురువారం మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి సందర్శించారు. హైదరాబాద్ లో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు.ఎన్టీఆర్ అద్భుత ప్రజా పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమర్థవంతంగా అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,రాష్ట్ర అభివృద్ధికి అమలు చేసిన పథకాలను గుర్తు చేసుకున్నారు.ఎన్టీఆర్ మరణించి 30 సంవత్సరాలు గడిచిన నేటికీ వందలాదిమంది అభిమానులు రోజు ఎన్టీఆర్ ఘాట్ ను సందర్శించి నివాళులు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కల్తీ లేదని శ్రీవారి ముందు జగన్ ప్రమాణం చేయగలరా: పత్తి చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న పత్తి చంద్రశేఖర్

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

వైయస్ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలనకు కల్తీ లడ్డు పరాకాష్ట నెయ్యి కల్తీ లేదని శ్రీవారిపై ప్రమాణం చేస్తారని జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. గురువారం పుట్టపర్తి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి మహా ప్రసాదమైన లడ్డులో నెయ్యిలా కనిపించేందుకు వైసీపీ హయాంలో వాడిన కల్తీ నెయ్యి లో మోనోగ్లిజరైట్స్ అనే రసాయనం కీలకమైంది. దాన్ని కొవ్వు ద్వారా తయారు చేస్తారు. కొవ్వును 200 నుంచి 250 సెంటిగ్రేడ్ వద్ద వేడి చేసి దాని ద్వారా మోనోగ్లిజరైట్స్ తయారు అవుతాయని కెమికల్ అనలిస్టులు చెబుతున్నారన్నారు. మరి అలాంటి రసాయనం కల్తీ నెయ్యిలో వాడితే లడ్డూ అపవిత్రం కాలేదని వైసీపీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. పాలు లేవు, పెరుగు లేదు వెన్న లేదు అయినా నెయ్యి తయారైంది. అదెలాగో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న మేధావికే తెలుసు అన్నారు. తిరుమలకు వెళ్ళిన నెయ్యి ట్యాంకర్లలో చుక్క నెయ్యి లేదు. మోనో గ్లిజరైట్ బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ లాంటివి వాడి నెయ్యి లాంటి ద్రవం సృష్టించారు. భక్తులను నిలువునా మోసం చేసిన వైసీపీ మేం నేరం చేయలేదు కేవలం హిందువుల్ని, వెంకన్న భక్తుల్ని మోసం మాత్రమే చేశామని దబాయించడం వారి బరితెగింపుకి నిదర్శనం అన్నారు. కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం అర్థరహితం అన్నారు .వైసీపీ వాళ్ళు అధికారంలో ఉండి ఘోరాలు చేశారు. ఆ తరవాత అధికారంలోకి వచ్చింది కూటమి. మా పాలనలో పరిశీలన చేయగానే వాస్తవాలు బయటపడ్డాయి. వాటిని చూసి చలించిపోయి శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకొంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని 2024 సెప్టెంబర్, అక్టోబర్ మసాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. ఆ దీక్షను కూడా వైసీపీ వాళ్ళు తప్పుబడుతున్నారు అంటే వాళ్ళకు దేవుడంటే భక్తి, భయం లేవు. ధర్మం మీద విశ్వాసం ఏమాత్రం లేదన్నారు. జగన్ అండ్ కో తిరుమల లడ్డు ను వారు కల్తీ చేయలేదని శ్రీవారిపై ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. మరోసారి తమ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే క్షేత్రస్థాయిలో తిప్పికొడతామని పత్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒడిసి మండల అధ్యక్షుడు ఈశ్వర్, బుక్కపట్నం మండలం అధ్యక్షుడు జయరాం తోట అనిల్ కుమార్ సింగిల్ విండో డైరెక్టర్ నారాయణస్వామి బొడపటి సాయికుమార్ అల్టిమేటమించారు.

# గుంపులు గుంపులుగా దాడులు..

- బిక్కుబిక్కుమంటున్న ప్రజలు
- రోజురోజుకు పెరుగుతున్న దాడులు - ప్రజా భద్రత ప్రశ్నార్థకం

**కనేకల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



వీధుల్లో కుక్కలు

అనంతపురం జిల్లా కనేకల్ గ్రామంలో వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత వారం రోజులుగా గ్రామంలోని ప్రధాన వీధులు, పాఠశాలల పరిసరాలు, బస్టాండ్ ప్రాంతాల్లో వీధి కుక్కలు అకస్మాత్తుగా దాడులు చేసి పలువురిని కాటేశాయి.ఈ ఘటనల్లో చిన్నారులు ఎక్కువగా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. కుక్కల దాడుల్లో గాయపడిన వారిని తక్షణమే కనేకల్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించి యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు అందించారు. అయితే చికిత్స కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.వీధుల్లో చెత్త నిల్వలు, మాంసాహార వ్యర్థాలు అధికంగా ఉండటంతో కుక్కల సంఖ్య పెరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు అరుపులతో ప్రజలను భయపెడుతున్నాయని, బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు.పిల్లలను పాఠశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు జంకుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.కుక్కల పట్టివేత, శస్త్రచికిత్సలు, టీకాల కార్యక్రమాలను తక్షణమే ప్రారంభించాలని, అలాగే పారిశుధ్యంపై దృష్టి సారించి చెత్తను సక్రమంగా తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే గ్రామంలో మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ఏదైనా ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి కనేకల్ గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు.

# య్యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పరిశీలన

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటరమణ

మున్సిపాలిటీ లో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే గురించి సచివాలయ సిబ్బందితో ఆరాతీశారు. సర్వేలో కుటుంబంలోని వారి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ఒక్క సర్వే నిర్వహించడానికి ఎంత సమయం పడుతుందని కమిషనర్ తెలుసుకున్నారు.ఒక సచివాలయ ఉద్యోగి రోజుకు 10 గృహాలను సర్వే చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట టీపీఆర్ ఓ పెనుబోలు విజయభాస్కర్, స్వర్ణవార్డుల సచివాలయాల మేనేజర్ అశ్వర్థనారాయణ, సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు.

# తహాశీల్దారు కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి ఎం.మోర్య భరద్వాజ్

**బుక్కపట్నం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మొక్క పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెబ్ లాండ్ అడంగల్ లో క్లయామ్ చేయని భూమి ఇతరులు, పట్టాదారు, మిగులు భూములు వంటి వివరాలు అడంగల్ లో 12,13 కాలమ్స్ లో గతంలో నమోదు అయినాయి. వాటిని గ్రామ సభలు నిర్వహించి రైతులనుండి సదరు భూములకు చెందిన పత్రాలు సమర్పిస్తే, ఈ సి, ఆర్ హెచ్, కార్యాలయం లోని రికార్డులను పరిశీలించి భూమి అనుభవం ప్రక్క రైతుల నుండి వివరాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాటిని పరిశీలన చేసి వెబ్ లాండ్ అడంగల్ నందు ముటేషన్ ఉచితంగా చేయనున్నట్లు తెలియజేశారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించికోవాల్సినదిగ జెసి కోరారు. ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ గారు,తహశీల్దార్ కే. నరసింహులు, సర్వేయర్ అంజన, షేక్షావలి ఈడీయం , విఆర్ఓ లు పాల్గొన్నారు.

టింబక్టు కలెక్టివ్ సంస్థ రైతులకు

# వేప చెక్క వేప నూనె పంపిణీ



వేప నూనెను పంపిణీ చేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

టిబట్టు కలెక్టివ్ సంస్థ చిగురు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రైతులు, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లోని పంటలు పండించాలని ముఖ్య ఉద్దేశంతో రైతులకు వేప నూనె వేప చెక్క పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కనుముక్కల, సుబ్బారాయునిపల్లి గ్రామం, గువ్వల గొంది పల్లి, సుబ్బరాయని పల్లి, ముష్టి కోవెల కనుముక్కల మొత్తం 100 మంది రైతులకు వేపచెక్క ఒక్కొక్క రైతుకు 80 కేజీల చొప్పున 8 టన్నులు వేప చెక్క ఒక టన్ను వేప నూనె పంపిణీ చేశారు. ఇందులో ముఖ్యంగా రసాయన ఎరువులు పురుగుమందులు వాడటం వలన ప్రకృతి విపరీతంగా నష్టపోతోందని భూమి సారం తగ్గి పంట దిగుబడులు కూడా పూర్తిగా తగ్గిపోయినాయి. అదేవిధంగా పురుగులు తెగుళ్ల పంటలకు ఆశించి రైతుకు పెట్టిన పెట్టుబడి గిట్టగా నష్టపోతున్నారని, సంస్థ ఎకలాజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చెలిమి రవి కల్పవల్లి సీఈఓ చిరంజీవి, ఫార్మింగ్ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, గ్రామసిరి సొసైటీ సీఈవో తిరుమల దేవి, కార్యకర్త శెట్టిపల్లెప్ప 4 గ్రామాల ప్రజలు సీఆర్పీలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



వినతిపత్రం ఇస్తున్న మండల కార్యదర్శి కదిరప్ప

**కనగానపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కదిరప్ప మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని దీని ద్వారా కరోనా సమయంలో 20 కోట్ల పేదలు ఉపాధి పొందగలిగారని ప్రస్తుతం మోడీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టేందుకు వీజీ రాంజీ అనే పథకాన్ని తీసుకొచ్చిందని వెంటనే ఇలాంటి పథకాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ



ప్రయోగ పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న రాష్ట్ర బోర్డు అబ్జర్వర్, డి ఐ ఈ ఓ డిఇసి సభ్యులు దృశ్యం

**కొత్త చెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లాలో గురువారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా జిల్లాలోని 16 కళాశాలలలో జనరల్ మరియు వొకేషనల్ ప్రయోగ పరీక్షలు సజావుగా జరిగాయని డి ఇ ఈ ఓ చెన్నకేశవ కేశవ ప్రసాద్ తెలిపారు గురువారం ఉదయం జరిగిన పరీక్షలో మొత్తం 484 మంది విద్యార్థులకు గాను 480 మంది విద్యార్థులు హాజరుకాగా, 4 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో మొత్తం 535 మంది విద్యార్థులకు గాను 529 మంది విద్యార్థులు హాజరుకాగా, 6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. గురువారం నిర్వహించిన పరీక్షలను రాష్ట్ర బోర్డు అబ్జర్వర్ సౌజన్య జిల్లా పరిధిలోని హిందూపురం, కొత్తచెరువు, పుట్టపర్తి ప్రాంతాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఆబ్జర్వర్ గారితో పాటు దీనిది సభ్యులు రామరాజు ప్రశాంతి , ఎం.ఎస్. ప్రశాంత్ , బి.ఆర్. జయచంద్ర పాల్గొన్నారు.

# గ్రామస్తుల అభిప్రాయ సేకరణ

**మీ అభిప్రాయాలను కలెక్టర్‌కు తెలియజేస్తా: ఆర్డిఓ ఆనంద్ కుమార్**



గ్రామస్తుల అభిప్రాయాన్ని తెలుసుకుంటున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

**రొద్దం. ఫిబ్రవరి 5 ప్రభాత వార్త**

రొద్దకంపల్లి గ్రామ లోని సర్వేనెంబర్ 97 లోని 16.80 ఎకరాల భూమి విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం చోటుచేసుకున్న విషయం విధితమే ఈ విషయంపై గురువారం పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ 97 సర్వే నెంబరు గల భూమిని పరిశీలించి అనంతరం గ్రామస్తులను అధికారుల సమక్షంలో క్షేత్రస్థాయిలో వారిని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామస్తులు తెలియజేస్తూ పూర్వం నుండి ఈ పొలం అంగజాల కుంటగా ఉండేదని ఇప్పుడు విక్రయ పత్రాలు చూపించి కుంటను తొలగించారని తెలియజేశారు మీ దగ్గర కుంటకు సంబంధించి ఏవైనా పత్రాలు ఉంటే చూపించాలని తెలియజేయగా మా దగ్గర ఎటువంటి ఆధారాలు లేవు కుంట కింది భాగంలో ఎస్సీలు కొంతమంది కలిసి ఇంతకు మునుపు పంట వేసుకునే వారు తెలియజేయగా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే తెలియజేయాలన్నారు. రికార్డులు పరిశీలించి మీ అభిప్రాయాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆర్డిఓ ఆనంద్ కుమార్ తెలియజేశాడు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ ఎస్సై వీరాంజనేయులు సింగిల్ విండో ప్రెసిడెంట్ వీరాంజనేయులు రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# సాగునీటి సంఘం శిక్షణా తరగతుల్లో పాల్గొన్న మండల ఆయకట్టు సంఘం సభ్యులు

**గుడిబండ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండలంలోని సాగునీటి ఆయకట్టు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఇరిగేషన్ ఎఈ భార్గవ్,జెఈ శ్రీనివాసులు మండలానికి చెందిన చెరువు ఆయకట్టు సంఘం సభ్యులు నిరంజన్,రామాంజనేయులు,రాజు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మడకశిర నియోజకవర్గంలోని చెరువులకు కృష్ణా జలాలు అందిస్తున్నామని కావున చెరువుల మరమ్మతులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు.

